క్లుప్తంగా

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



నిజామాబాద్ నాగారం: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని నిజామాబాద్ సీనియర్ స్టాటిస్టికల్ ఇన్‌చార్జి ఆఫీసర్ భరత్‌రాజ్ పేర్కొన్నారు. స్వచ్ఛత పక్వాడ్‌లో భాగంగా బుధవారం కుమార్‌గల్లీలోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

నిజామాబాద్ నాగారం:విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇంజినీర్ రాజు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి జూలై 2వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలక్ట్రిక్ పనులు లైసెన్స్ ఉన్న కాంట్రాక్టర్‌తోనే చేయించుకోవాలని సూచించారు. ఐఎస్‌ఐ మార్క్ ఉన్న విద్యుత్ పరికరాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం ఎర్త్ టెస్ట్ చేసుకోవాలన్నారు.

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



జక్రాన్‌పల్లి: వర్షాలు సమృద్ధిగా కురవాలని బుధవారం జక్రాన్‌పల్లి మండలంలోని చింతలూర్ గ్రామంలో కప్పతల్లి ఆట ఆడారు. ఓ కర్రకు కప్ప, వేప ఆకులతో కట్టుకుని ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లి ఆట ఆడారు. కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, నాయకులు జలందర్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన


డిచ్‌పల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు డిచ్‌పల్లిలో సామాజిక మరుగుదొడ్ల (కమ్యూనిటీ టాయిలెట్స్) నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం నడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రైల్వేస్టేషన్, తెలంగాణ తల్లి విగ్రహం పరిసరాల్లో స్థలాన్ని పరిశీలించామన్నారు. జన సంచారం అధికంగా ఉండే చోట సామాజిక మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్థల ఎంపిక పూర్తికాగానే మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎంపీవో తెలిపారు. నడిపల్లి పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ రజత్‌కుమార్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి)లోగల అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప బుధవారం తనిఖీచేశారు. కేంద్రాలకు ఎంతమంది పిల్లలు వస్తున్నారని రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని సూచించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

డీవీకేకు ఘన నివాళి



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ నేత డీవీకే వర్ధంతిని బుధవారం నిర్వహించారు. డీవీకే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దామోదర్, రమేశ్, రమ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో మేలు

బాల్కొండ: భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని బాల్కొండ ఏవో మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి మట్టి నమూనలను ఆయన సేకరించారు. ఆయన మాట్లాడుతు.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భూసార పరీక్షల కోసం బాల్కొండ మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలంలో ఐదు ఎకరాలకు ఒక నమూన చొప్పున 2,120 మట్టి నమూనాలను సేకరిస్తామన్నారు. అందుకు రైతులు సహకరించాలని కోరారు. ఏఈవో రేష్మా, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం





డిచ్‌పల్లి మోడల్ స్కూల్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరించిన విద్యార్థులు, తిర్మన్‌పల్లిలో..

డిచ్‌పల్లి: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సదర్భంగా ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు జతావత్ తరుణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగక సిలబస్ పూర్తి కావడం లేదన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, టైలను విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడి చేస్తున్నారని విమర్శించారు. ఫీజుల నియంత్రణ



బోర్గాం(పి) పాఠశాల వద్ద ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, నాయకులు హరినాథ్, ప్రమోద్, హరీష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలో ఏబీవీపీ నాయకులు పాఠశాలల బంద్ నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటి ఏబీవీపీ అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అందించాలన్నారు.

విద్యార్థి నాయకుల అరెస్టు

మోపాల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ పాఠశాలల బంద్ బుధవారం పాక్షికంగా ముగిసింది. ప్రయివేటు పాఠశాలలకు ఒకరోజు ముందుగానే బంద్‌ను ప్రకటించగా, ప్రభుత్వ పాఠశాలలను మాత్రం నడిపించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు కొనసాగగా, బోర్గాం(పి) పాఠశాలను బంద్ చేయడానికి ఏబీవీపీ నాయకులు రాగా నాలుగో టౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.



ప్రమాదాలు జరిగితే ఎలా

నగరంలోని రైల్వేకమాన్ వద్ద గల ఏసీపీ కార్యాలయం ఎదుట డివైడర్ల మధ్య నుంచి వాహనదారులు ఇష్టం వచ్చినట్లు రాంగ్‌రూట్‌లో వెళ్తున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాంగ్‌రూట్‌లో వెళ్లడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం

ఖలీల్‌వాడి: ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం నగరంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాదం దాని పర్యవసానాలు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. వాటిని కప్పిపుచ్చుకోవడానికి మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పెద్ది వెంకట్‌రాములు, పల్లపు వెంకటేష్, శంకర్‌గౌడ్, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు వై గంగాధర్, సుజాత, నన్నేసాబ్, జంగం గంగాధర్, కొండ గంగాధర్, శిల్ప లింగం, రాములు, నరసయ్య, ఎల్లయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సిరికొండలో ర్యాలీలో పాల్గొన్న పోలీసులు



జక్రాన్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సిరికొండ :గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ధర్పల్లి సీఐ భిక్షపతి సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ర్యాలీలో సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలతో జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై రమేశ్, మెడికల్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లిలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్రాహ్మణ్‌పల్లి పరిధిలోని గాంధీనగర్‌లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలతో కలిగే అనార్థాలను వివరించారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. తహసీల్దార్ కిరణ్మయి, హెచ్‌ఎం లింగన్న పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

- నూచిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- ఇందల్వాయి మండలంలో రోడ్ల దుస్థితి

ఇందల్వాయి : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాల్లో మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్త వహించినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అయినా సంబంధిత అధికారులు మూలమలుపులు వద్ద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదు. అధికారుల నిర్లక్ష్య వైకరిపై మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలంలోని గౌరారం నుంచి డొంకల్ గ్రామానికి వెళ్లే మార్గంలో, కేకే తండా నుంచి నల్లవెల్లి వెళ్లే మార్గంలో ప్రమాదకర మూలమలుపులు ఉన్నాయి. అలాగే ధర్పల్లి రోడ్డు నుంచి ఎల్లారెడ్డిపల్లె వెళ్లే మార్గంలో, చంద్రాయన్‌పల్లి నుంచి గండితండా వెళ్లే మార్గంలో, ఇందల్వాయి నుంచి రంజిత్‌నాయక్ తండాకు వెళ్లే మార్గంలోనూ మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆయా రోడ్లు సింగిల్ కావడంతో పాటు, మలుపుల వద్ద చెట్ల కొమ్మలు పెరిగి ముందున్న రోడ్డు కనిపించడం లేదు. ఈ క్రమంలో వేగంగా వచ్చే వాహనాలకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో ప్రయాణాలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. మూలమలుపుల వద్ద తరచుగా ప్రమాదాలు జరగడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మూల మలుపుల వద్ద గతంలో జరిగిన ప్రమాదాల్లో కొందరు



కేకే తండా వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

ప్రాణాలు కోల్పోగా మరి కొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. అయినా సంభంధిత శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయడం లేదు. సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లయితే సూచికలను గమనించి వాహనదారులు నెమ్మదిగా వెళ్లే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలను సైతం నివారించవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాత్రివేళ వెళ్లాలంటే భయం



డొంకల్ గ్రామానికి వెళ్లే మార్గంలో దట్టమైన అటవీ ప్రాంతంలో నాలుగు ప్రమాదకర మూలమలుపులు ఉన్నాయి. అక్కడ అధికారులు ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయలేదు. ఈ దారిలో రాత్రి వేళ ప్రయాణాలు సాగించడం వాహనదారులు భయంగా భావిస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలి.

– భాస్కర్, డొంకల్ గ్రామం

అధికారులు స్పందించాలి



నేను పండించిన కూరగాయలను మార్కెట్‌కి తరలించే క్రమంలో నిత్యం పలు గ్రామాలకు ప్రయాణాలు సాగిస్తుంటా. ఆయా గ్రామాల్లోని మూల మలుపుల వద్ద సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద చెట్ల కొమ్మలు తొలగించి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

– రాజారెడ్డి, నల్లవెల్లి

చురుగ్గా డ్రెయినేజీ పనులు



వీక్లీ మార్కెట్‌లో కొనసాగుతున్న డ్రెయినేజీ పనులు

నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ నగరంలోని వీక్లీమార్కెట్ చౌరస్తాలో డ్రెయినేజీ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. అయితే స్థానికుల ఇబ్బందులను గమనించి డ్రెయినేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వారం రోజులుగా పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రూ.లక్షలు విలువ చేసే పనుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తారా లేదో తెలియాలి. గతంలో చాలా ప్రాంతాల్లో కనీస మరమ్మతులు పాటించకుండానే చేతులు దులుపుకున్న ఘటనలు ఉన్నాయి. డ్రెయినేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయాలి

పెర్కిట్: అవసరమైన పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు అందే విధంగా చూడాలని జిల్లా టీకాల అధికారి అశోక్ సూచించారు. ఆర్మూర్ మండల గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ శిశువుల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకుని ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలన్నారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. డీడీఎం తరుణ్, ఆరోగ్య కార్యకర్తలు విజయ, జక్కుల మోహన్ పాల్గొన్నారు.



పసుపు మొక్కల పంపిణీ



రైతులకు పసుపు మొక్కలను అందజేస్తున్న శాస్త్రవేత్తలు

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన స్థానంలో బుధవారం రైతులకు పసుపు మొక్కలను పంపిణీ చేశారు. ప్రధాన శాస్త్రవేత్త మహేందర్, శాస్త్రవేత్త శ్రీనివాస్‌గౌడ్ తమ పరిశోధన పర్యవేక్షణలో ప్రోట్రే పద్ధతిలో కోకోపిట్(మాగిన కొబ్బరి పీచు)లో ఒంటి కన్ను విత్తన దుంపలతో మొక్కలను పెంచారు. అధిక కుర్కుమిన్ కలిగిన, దుంపకుళ్లు తట్టుకునే రకాలైన సేలం బీఆర్‌ఎస్–2, రాజాపురి, రాజేంద్ర సోనియా, ప్రగతి, దుగ్గిరాల ఎరుపు, పీతాంబర్ వంగడాలతో పసుపు మొక్కలను పెంచారు. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మహబూబాబాద్ జిల్లాల నుంచి రైతులు వచ్చి మొక్కకు రూ.1 చొప్పున చెల్లించి తీసుకెళ్లారు. ఒక్కో రైతుకు 3 వేల నుంచి 5 వేల వరకు మొక్కలు ఇచ్చినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి మదుసూధన్, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్‌పై అపోహలు వద్దు

నిజామాబాద్ నాగారం: బ్లడ్ క్యాన్సర్‌పై అపోహలతో ఆందోళన చెందొద్దని హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీ యశోద ఆస్పత్రి వైద్యుడు గణేష్ జై షేత్వార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల బ్లడ్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు పెరిగారని చెప్పారు. బ్లడ్ క్యాన్సర్ రుగ్మతలు పూర్తిగా నయం చేయడమే కాకుండా చికిత్స ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. క్యాన్సర్ బాధితులకు యశోద హైటెక్ సిటీ యాజమాన్యం అండగా నిలుస్తుందన్నారు. తమ ఆస్పత్రిలో క్యాన్సర్‌తో బాధపడే వారికి కూడా ప్రత్యేక వైద్య సదుపాయాలు ఉన్నాయని, రాయితీ కూడా అందిస్తామన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ గణేష్ జై షేత్వార్

సమాచారం..

నేడు కరెంట్ కోత

నిజామాబాద్ నాగారం: నగరంలోని ఖలీల్‌వాడి 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖలీల్‌వాడి, పోచమ్మగల్లీ, వీక్లీమార్కెట్, బొబ్బిలి వీధి, పూసల గల్లీ ప్రాంతాల్లో కరెంట్ ఉండొదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆస్తి పన్ను చెల్లించాలి

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలందరు నిబంధనల ప్రకారం ఆస్తి పన్ను చెల్లించాలని కమిషనర్ మకరంద్ ఒక ప్రకటనలో కోరారు. లేకపోతే రెవెన్యూ చట్టాల ప్రకారం చర్యలు, రికవరీలు ఉంటాయని హెచ్చరించారు. జూన్ లో సగం, డిసెంబర్ 31లోపు మిగతా సగం ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దీంతో పాటు తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం ఇంటి యజమాని ఆస్తి పన్ను చెల్లించకుంటే అందులో ఉండే కిరాయిదారులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

కోటగిరి(రుద్రూర్): హైదరాబాద్‌లో 7న నిర్వహించే దండోర రజోత్సవాల కరపత్రాలను కోటగిరిలో బుధవారం కోర్ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. విద్యాసాగర్, దేగాం సాయిలు, నాగేశం పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,600	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	66,970	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	44	60	గాజరుగడ్డ	35	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	100
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	90	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	50	75
పుదీనా	50	80	చిక్కుడుకాయ	80	100
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 కల్కి-2898 ఏడీ (తెలుగు)-8.30 ,12.05,3.40,7.15,10.50

స్క్రీన్-2 కల్కి-2898 ఏడీ (తెలుగు) -8.45, 3.05,6.40

కల్కి-2808 ఏడీ(హిందీ)- 10.15

స్క్రీన్-3 కల్కి-2898ఏడీ (తెలుగు) -8.50, 12.25,4.00,7.35,11.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)-5.50, 9.20,12.5,4.20,7.50, 11.20

స్క్రీన్-2 కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు) -6.10, 9.40,3.30,7.00, 10.30

ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లిష్)-1.10

స్క్రీన్-3 కల్కి-2898 ఏడీ(తెలుగు)-5.40, 9.10,12.40,7.10,10.40

మహారాజ(తెలుగు)- 4.10

స్క్రీన్ -4 కల్కి-2898 ఏడీ(తెలుగు)-5.30, 9.00,12.30

కల్కి-2898 ఏడీ(హిందీ)- 6.45,10.15

దేవి కల్కి-2898 ఏడీ(తెలుగు)

నటరాజ్ కల్కి-2898 ఏడీ(తెలుగు)

విజయ్ కల్కి-2898 ఏడీ(తెలుగు)